క్లుప్తంగా

దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందజేత



సైదమ్మకు ట్రైసైకిల్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని శివాజీనగర్‌కు చెందిన దివ్యాంగురాలు రెడపంగ సైదమ్మకు గురువారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రైసైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి రామస్వామి, సభ్యులు బట్టు మధు, కత్రి సూర్యనారాయణరెడ్డి, లింగబోయిన రామకృష్ణ, రంగారెడ్డి తదితరులున్నారు.

చిన్నారులకు అన్నప్రాసన



చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న సర్పంచ్ అన్నెం శిరీష

హుజూర్‌నగర్‌రూరల్ : చిరుధాన్యాలు తీసుకోవడంతో గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వేపలసింగారం సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గర్భిణులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

బల్లకట్టు నడిపితే చర్యలు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని చింత్రియాల, బుగ్గమాదారం వద్ద కృష్ణానదిపై బల్లకట్టును అనుమతులు లేకుండా నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. జెడ్పీ కార్యాలయంలో నిర్వహించిన బల్లకట్టు వేలంపాటకు పాటదారులు ఎవరూ రాకపోవడంతో జెడ్పీ సీఈఓ వేలంపాటను వాయిదా వేసినట్లు తెలిపారు. మళ్లీ వేలం పాట ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు.

బహుజన రాజ్యస్థాపనే లక్ష్యం

కోదాడ : తెలంగాణలో బహుజన రాజ్యస్థాపనే లక్ష్యమని బీఎస్పీ ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలువురు బీఎస్పీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో తమ్మిశెట్టి ప్రభు, చింతల మహేశ్, బండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

నడిగూడెం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 9న నిర్వహించనున్న గ్రామీణ వైద్యుల సంఘం 11వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పలువురు గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభ కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు దున్నా వీరబాబు, నాయకులు ప్రభాకర్, సత్యనారాయణ, శ్రీరాములు, సైదులు, వెంకట్, నాగభూషణం, సందీప్, నాగేశ్వరరావు, నరేష్, యల్లయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

కోదాడరూరల్ : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని ఆ పార్టీ మండల అధ్యక్షు భిజీ తూమాటి వరప్రసాద్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని ఎర్రవరంలో హాథ్‌సే హాథ్ జోడో యాత్రను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, ఇర్ల సీతరాంరెడ్డి, వేమూరి మధు, మంగమ్మ, సుభాష్‌రెడ్డి, వీరేపల్లి సత్యం, నాగయ్య, గోపయ్య ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కోదాడరూరల్ : కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్ష చేయించుకొని అవసరమైన వారు మందులు, కళ్లద్దాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవిజయ, పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ వాణి శివప్రియ, కార్యదర్శి వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

హుజూర్‌నగర్ : పట్టణంలోని టౌన్ హాల్‌లో గల గ్రంథాలయానికి ప్రజాకళాకారుడు బాదె నర్సయ్య గురువారం జనజాగో పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమంలో నిరుద్యోగులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అద్దెలు పదే.. ఆక్రమణలు ఇరవై!

- కోదాడలో ఇరుకుగా మారిన కూరగాయల మార్కెట్
- ప్రజాప్రతినిధుల అండతో దారితో పాటు 20 దుకాణాల ఆక్రమణ
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పునాదులకే పరిమితమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు



కోదాడలో ఇరుకుగా ఉన్న కూరగాయల మార్కెట్

కోదాడ : ముప్పై ఏళ్ల క్రితం పట్టణ జనాభా 25 వేల మంది ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ అది. దుకాణాలు, దారి ఆక్రమణకు గురికావడం, ఇష్టానుసారంగా వాహనాలు పార్కింగ్ చేస్తుండడంతో లోపలికి వెళ్లిన ప్రజలు బయటకు రాలేరన్నట్లుగా ఉంది ప్రస్తుతం కోదాడ పట్టణంలో ఉన్న కూరగాయల మార్కెట్ పరిస్థితి. పట్టణ జనాభా 70 వేలకు మించిపోయినా కూరగాయల మార్కెట్ మాత్రం అణాపైసా అభివృద్ధికి నోచుకోలేదు. ఇక ఆధునిక సౌకర్యాలతో నిర్మిస్తామన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు రెండు సంవత్సరాలుగా పునాదులకే పరిమితమయ్యాయి. అయినా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

అక్రమంగా 20 దుకాణాలు..

కూరగాయల మార్కెట్‌ను మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి తమ సొంత ఆస్తిగా మార్చుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీకి చెందిన ఈ స్థలంలో 10 దుకాణాల యాజమానులు అద్దెలు కడుతుండగా ప్రజాప్రతినిధులు, అధికారులు అండతో 20కి పైగా దుకాణాలు అక్రమంగా ఏర్పాటు చేసుకొని అద్దె కూడా చెల్లించడం లేదు. గతంలో 10 టైర్ల లారీ కూరగాయల మార్కెట్‌లోకి వెళ్లి కూరగాయాలు దిగుమతి చేసేది. కానీ ప్రస్తుతం మార్కెట్ లోపలికి టూవీలర్ కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ప్రతి దుకాణాదారుడు అసలు దుకాణానికి రెండింతలు ఆక్రమించడంతో మార్కెట్‌కు వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కూరగాయల దుకాణాల పేరుతో..

కూరగాయల మార్కెట్‌లో కూరగాయల దుకాణాల కన్నా ఇతర దుకాణాలే ఎక్కువగా ఉన్నాయి. అద్దెలు తక్కువగా ఉండడంతో కూరగాయల దుకాణాల పేరుతో ఇతర దుకాణాలు ఏర్పాటు చేస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. పలువురు ప్రజాప్రతినిధులే తమ అనుచరులకు దుకాణాలను ఇప్పిస్తుండడంతో మార్కెట్‌లోకి వెళ్లే దారి కూడా ఆక్రమణలకు గురై కాలుపెట్టే జాగా కూడా ఉండడం లేదు. ఇప్పటికైనా అధికారులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అందుబాటులోకి వచ్చే వరకైనా ఈ మార్కెట్‌లో ఆక్రమణలపై దృష్టి సారించి పరిస్థితిని చక్కదిద్దాలని పట్టణవాసులు కోరుతున్నారు.

ప్రజలు ఇబ్బంది పడుతున్నారు



కూరగాయల మార్కెట్‌లో ఆక్రమణలతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మార్కెట్ స్థలాన్ని ఆక్రమించి ఇతరులకు లీజు కు ఇస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. మున్సిపల్ అధికారులు పన్నులు వసూలు చేయడమే కాదు ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించాలి.

– కుదరవల్లి బసవయ్య, సామాజిక కార్యకర్త, కోదాడ

ఘనంగా హనుమాన్ విజయోత్సవ ర్యాలీ



కోదాడఅర్బన్ : ర్యాలీ నిర్వహిస్తున్న భజరంగ్‌దళ్ కార్యకర్తలు

కోదాడఅర్బన్ : హనుమాన్ విజయోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కోదాడలో భజరంగ్‌దళ్, విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీరహనుమాన్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీరంగాపురంలో గల అభయాంజనేయస్వామి ఆలయంలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు, స్థానిక బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్, బీజేపీ నాయకులు సురేష్, నవీన్, వెంకటేశ్, కృష్ణయ్య, మనుమంతరావు, రాధాకృష్ణ, సీతారాంరెడ్డి, పవన్, సతీష్, నూనె శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

మోతె : మండల కేంద్రంతో పాటు రాఘవాపురం, హుస్సేన్‌బాద్ గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవాపురం గ్రామంలోని శ్రీహనుమాన్ దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ లింగస్వామి, సర్పంచ్ గుండాల గంగులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాతో మెరుగైన వైద్యం

కోదాడరూరల్ : ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని కొమరబండలో తుది దశకు చేరుకున్న దావఖాన భవన నిర్మాణ పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఈ దావఖాన ప్రారంభమైన తర్వాత ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం గ్రామంలోని 10వ వార్డులో చెరువు అలుగుపై జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డీఈఈ పిచ్చయ్య, ఏఈ అంజలి, మామిడి రామారావు, రమేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్



హుజూర్‌నగర్‌లో బీజేపీ జెండా ఎగుర వేస్తున్న జిల్లా అధ్యక్షుడు భాగ్యరెడ్డి



కోదాడఅర్బన్ : ప్రతిజ్ఞ చేస్తున్న బీజేపీ నాయకులు



చిలుకూరు : బేతవోలులో..

హుజూర్‌నగర్: బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి ఆరోపించారు. గురువారం హుజూర్‌నగర్‌లో బీజేపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాషాయ జెండా ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కారణంగా మూడేళ్ల క్రితం ఇంటర్ పరీక్షా పేపర్ లీకై సుమారు 25 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. పేపర్ లీకేజీ ఘటనలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అంబళ్ల నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి తోట శేషు, జిల్లా అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్, నాయకులు ఇస్లావత్ బాలాజీ, రామకష్ణ, పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి, మస్తాన్‌రెడ్డి, నాగేంద్రచారి, మురళి, మట్టయ్య, సతీష్, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అసెంబ్లీ కన్వీనర్ ఆధ్వర్యంలో..

బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేశారు. నాయకులు కె.కోటిరెడ్డి, డి.యల్లయ్య, డి.రామరాజు, సీహెచ్.ఉమామహేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.లక్ష్మయ్య, సీహెచ్.సోమయ్య, జి.శ్రీను, బి.శ్రీనివాస్, కె.గోపాల్, బి.బాలు పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నరసింహారావు, పరుశురాం, సురేష్, నాగరాజు, రాము, సత్తిబాబు, గుప్తా, వెంకన్న, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

కోదాడఅర్బన్ : బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురష్కరించుకుని కోదాడలోని సాయికృష్ణ థియేటర్, శివసాయినగర్, ఖమ్మం క్రాస్ రోడ్డు, బస్టాండ్ వద్ద బీజేపీ జెండాలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, సీనియర్ నాయకులు యాదా రమేష్, సాతులూరి హనుమంతరావు, వంగవీటి శ్రీనివాసరావు, ఓరుగంటి పురుషోత్తం ఎగురవేశారు. దుగ్గి వెంకటేష్, చల్లా వెంకటకృష్ణ, సురేష్, భాగ్యలక్ష్మి, శంకర్, పిచ్చయ్య పాల్గొన్నారు.

బీజేపీ పార్టీ కార్యాలయంలో..

పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసారావు, చలిగంటి ప్రమీల, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల పరిధిలోని శ్రీరంగాపురంలో గురువారం బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు షేక్.లతీఫ్, రవి, రాముడు, వెంకన్న, బాలకృష్ణ, ఉపేందర్, గోపి, శ్రీను, పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

నడిగూడెం : విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి, జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్ష కేంద్రాలను, బృందావనపురం గ్రామంలో పలు అంగన్‌వాడీ కేంద్రాలు, నర్సరీ, మన ఊరు- మన బడి పనులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన పశుసంవర్ధక శాఖ అధికారులతో రెండో విడత గొర్రెల పంపిణీ గురించి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, పశు వైద్యాధికారులు డాక్టర్.బి.అఖిల, డాక్టర్ మాదుపల్లి రవికుమార్ ఉన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మునగాల : పదవ తరగతి పేపర్ లీకేజీ ఘటనలో నిందితుడైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌పై తక్షణమే పార్లమెంటు స్పీకర్ వేటు వేయాలని, బీజేపీ పార్టీ అతనిని రాష్ట్ర అధ్యక్షుడి పదవి నుంచి తొలగించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి సీహెచ్.సీతారామ్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు శివ, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కాసర్ల రాజేష్, తాళ్లూరి త్రినాథ్, ముత్యాల యశ్వంత్, జగదీష్, శివ, గురుత్వాన్, వెంకటేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : వేసవిలో మొక్కలు ఎండిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ జోగు శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం చింతలపాలెంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ భూములలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. అలాగే రెండవ విడత గొర్రెల పంపిణీపై సమీక్షించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు మధు, రమేష్ , ఏపీఓ జ్యోతి, ఈసీ పున్న రవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మఠంపల్లి : మండలంలోని ఆయకట్టు, నాన్ ఆయకట్టులో యాసంగి వరికోతలు ప్రారంభమైనందున ప్రభుత్వం పీఏసీఎస్‌ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ బాబునాయక్ కోరారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేసిన నిధులతో గురువారం స్థానిక పీఏసీఎస్ ఆవరణలో తాగునీటి బోరు ఏర్పాటును ప్రారంభించి మాట్లాడారు. సమావేశంలో సీఈవో తిరుపతయ్య, సామేలు, సతీష్, సుబాని, నాగరాజు, భరత్, నాగేశ్వరరావు తదితరులున్నారు.

హుజూర్‌నగర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతు సంఘం నాయకులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం అన్నారు. గురువారం హుజూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ జయశ్రీకి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఎన్.పాండు, పి.వెంకటరెడ్డి, హుస్సేన్, మురళి ఉన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన కేంద్రం

కోదాడఅర్బన్ : బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.ఈ నెల 14 నుంచి మే 14 వరకు నిర్వహిస్తున్న ఇంటింటి సీపీఐ కార్యక్రమ పోస్టర్‌ను గురువారం పార్టీ కార్యాలయంలో సీపీఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, ఎస్కే లతీఫ్, శ్రీనివాస్, రమేష్, నాగుల్‌మీరా, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

మేళ్లచెరువు : మండల కేంద్రంలో గురువారం సీపీఐ నాయకులు ఇంటింటికి సీపీఐ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల సమస్యలపై సీపీఐ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపు మున్నూరుకాపు అన్నదాన సత్రం కమిటీ సమావేశం

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు సంఘం అన్నదాన సత్రం కమిటీ సమావేశాన్ని ఈనెల 8న నిర్వహించనున్నట్లు ఆ సత్రం కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ పాలేటి రామారావు తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. త్వరలో జరగనున్న శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే కులస్తులకు సత్రంలో అందించాల్సిన మౌలిక సదుపాయాలు, భోజన వసతి, సత్రం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో నిర్ణయాలుంటాయన్నారు. ఆయన వెంట సత్రం కోశాధికారి ఆకుల రాము, మేనేజర్ అచ్యుతరావు తదితరులున్నారు.

కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



శ్రీనివాసపురంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్ : ప్రమాణస్వీకారం చేస్తున్న దేవాలయ పాలక మండలి సభ్యులు

హుజూర్‌నగర్‌రూరల్ : సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని శ్రీనివాసపురంలో రూ.20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి సర్పంచ్ పత్తిపాటి రమ్యానాగరాజుతో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం రూ.60 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, రూ.8 లక్షలతో యాదవ కమ్యూనిటీ హాల్ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. తదనంతరం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, వీరభద్రరావు, గోపాలరావు, గోపరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

హుజూర్‌నగర్ రూరల్ : రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని లింగగిరిలో సీతరామచంద్రస్వామి దేవాలయ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం దేవాదాయ శాఖ పరిశీలకులు రమేష్ సమక్షంలో నూతన పాలక మండలి సభ్యులు ఉద్దోజు భిక్షమాచారి, కవిత, లక్ష్మయ్య, అంజయ్య, అర్చకులు దామోదరాచార్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మి, ఈఓ కొండారెడ్డి, నబీ, రమేష్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

గరిడేపల్లి : తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అప్పన్నపేట గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో మన ఊరు- మన బడి కింద రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అదేవిధంగా రూ. 18 లక్షలతో చేపడుతున్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణులకు చీరలు పంపిణీ చేశారు. ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ ఇసాక్, ఎస్ఎంసీ చైర్మన్ చంద్రయ్య, ఎంఈఓ చత్రు నాయక్ పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడఅర్బన్ : చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

కోదాడఅర్బన్ : వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. కోదాడకు చెందిన స్వర్ణభారతీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన హైటెక్ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు నాగుబండి రంగా, అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు, నీలా సత్యనారాయణ, చారుగండ్ల రాజశేఖర్, యాదా సుధాకర్, ముక్తేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం, పార్టీల నాయకులు నాగేశ్వరరావు, సత్యబాబు, ప్రభాకర్, వెంకటనారాయణ, మధు, రామారావు, సత్యనారాయణ, వెంకటనారాయణ, వాటర్ దాత జితేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

రంజాన్ ఆనందోత్సాహంతో జరుపుకోవాలి

నడిగూడెం : రంజాన్ పండుగను ఆనందోత్సాహంతో జరుపుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు కోటయ్య మెమోరియల్ ఫంక్షన్ హాల్‌లో నడిగూడెంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎండీ.మౌలానా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండీ.సలీం షరీఫ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్ పుట్టా రమేష్, ఉప సర్పంచ్ నసీమా, దేవబత్తిని సురేష్ ప్రసాద్, ఎండీ.అఫ్జల్, వెంకన్న మౌలానా, శ్రీను, ముస్లింలు పాల్గొన్నారు.

వేలాద్రికి నివాళి

కోదాడరూరల్ : మండల పరిధిలోని కాపుగల్లుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బాలెబోయిన ఉపేందర్ తండ్రి వేలాద్రి ఇటీవల మృతి చెందారు. గురువారం గ్రామంలో నిర్వహించిన ఆయన సంతాప సభలో ఎమ్మెల్యే బొల్లం మల్ల య్యయాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పలు పార్టీల నాయకులు సంతాప సభలో పాల్గొని నివాళులర్పించారు. ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, నంబూరి సూర్యం, ఓరుగంటి ప్రభాకర్, పాపారావు, సైదులు తదితరులు ఉన్నారు.

నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాలు

- వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు జల్లేపల్లి వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్: బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు జల్లేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. గురువారం హుజూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యాచరణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జల్లేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు విచారణ సంస్థలను అడ్డుపెట్టుకొని విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. అనంతరం వైఎస్సార్‌టీపీ కార్యాచరణ గురించి చర్చించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మర్రి యశోదరెడ్డి, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మురళి ప్రసాద్, మండల అధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి, పట్టణ విభాగాల అధ్యక్షులు వేముల లక్ష్మణ్, రాజు, ఖలీల్‌బాబా, నాయకులు పాల్గొన్నారు.


శాస్త్రోక్తంగా తిరుకల్యాణ అధ్యయనోత్సవాలు



స్వామి, అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహిస్తున్న చైర్మన్, అర్చకులు, భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో తిరుకల్యాణ అధ్యయనోత్సవాలను అర్చకులు గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, స్వామి అమ్మవార్లకు ఆరాధన, సేవాకాలం, ఆరగింపు, మంగళశాసనం, తీర్థ ప్రసాద గోష్టి, ధ్వజారోహణం, గరుడముద్ద, యజ్ఞశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, గరుడహోమం, నిత్యపూరాణహుతి, బలిహరణ, ఆరగింపు, తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు బేరిపూజ, దేవత ఆహ్వానం, నిత్య హోమం, పూర్ణాహుతి, బలిహరణ, అనంతరం 10 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామి రుక్మిణీ సత్యభామ సమేతముగా గజవాహన సేవ, గోదాదేవి పల్లకీ సేవతో ఎదుర్కోలు తదనంతరం స్వామివార్ల కల్యాణాన్ని అర్ధరాత్రి వరకు అత్యంత వైభవంగా నిర్వహించారు. కాగా శ్రీశాల్మలీకంద గోదాదేవిమ్మ వారికి దాతల సహకారంతో రూ.5 లక్షల 20 వేల ఒక్క రూపాయితో 6 కేజీల 200 గ్రాముల విలువ గల వెండితో తయారు చేసిన వెండి చీరను ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణరావు గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలు సురబీ కుషల్, పవన్‌కుమార్, గురవయ్య, రామకృష్ణ, మట్టపల్లి, అంజమ్మ, కొత్త కళావతి, కిరణ్‌గౌడ్, అర్చకులు ముదుంబై శ్రీనివాసాచార్యులు, అనంతరచార్యులు, యజ్ఞాచార్యులు, మనోహరచార్యులు, హరీష్‌కుమార్‌చార్యులు, దాతలు కొత్త నాగరాజుహరిప్రియ, అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, కామిశెట్టి స్వామి, రామ్మోహన్‌రావు, రంగారావు, వెంకటేశ్వరరావు, పాండు, నారాయణ, కిరణ్‌గౌడ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలి



బీటీ రణదివె చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు

మఠంపల్లి : సమాజంలో దళితులు, గిరిజనులు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, కులవివక్షకు వ్యతిరేకంగా కార్మికులంతా కలిసికట్టుగా పోరాడాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండునాయక్ అన్నారు. గురువారం మఠంపల్లిలోని మండల సీపీఎం కార్యాలయంలో బీటీ రణదివె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాండునాయక్ మాట్లాడుతూ.. సీఐటీయూ వ్యవస్థాపకుడు బీటీ రణదివె వర్ధంతి ఏప్రిల్ 6న నుంచి బీఆర్ అంబేడ్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు నిర్వహించే సీఐటీయూ సామాజిక వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రసూమియా, వావీబాయి, లక్ష్మానాయక్, మైసయ్య, ఆర్.బాలు, వినోద్, బాలయ్య, అశోక్, తదితరులున్నారు.